క్లుప్తంగా

రైతులకు న్యాయం చేయాలి



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రమణారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజార్వాయర్ లిఫ్ట్‌లో భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు ఆర్డీఓ రమణారెడ్డిని కోరారు. శుక్రవారం మండల కేంద్రం సమీపంలో ఏకేబీఆర్ లిఫ్ట్ భూములను ఆర్డీఓ రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓను భూముల కోల్పోతున్న రైతులు తమకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఏఎమ్మార్పీ డీఈ నాగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. ఈనెల 1నుంచి 31వతేదీ వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను, బ్రోచర్‌ను శుక్రవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంవీఐ వీర స్వామి, ఆర్టీఏ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రెడ్డికాలనీలో ఐటిపాముల మహాతేజస్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక కౌన్సిలర్ శేఖర్‌రెడ్డి బాధితుడి తండ్రి మల్లికార్జున్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ఈ చెక్కు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జానకిరాంరెడ్డి, యాదిరెడ్డి, కిశోర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, వెంకన్న, శ్రీనువాస్, రామారావు, లక్ష్మణ్, వెంకటరెడ్డి, రంగారావు, రమేష్ గౌడ్, కొండల్, నరేందర్, ఓంకార్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, సైదానాయక్, నరేందర్, శివ, శివ కోటిశివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



లక్ష్మీనర్సయ్య, అధ్యక్షుడు



నాగయ్య, ప్రధాన కార్యదర్శి

పెద్దఅడిశర్లపల్లి : పీఆర్‌టీయూ గుడిపల్లి మండల కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫనికుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జాన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూనా, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

పెద్దఅడిశర్లపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని నల్లగొండ జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుగ్యాల మోడల్ స్కూల్‌లో కోటిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలని వినతి

దేవరకొండ : పెండింగ్ ఉపకారత వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాస్కరాచారి, ఏకుల రాజారావు, భాషానాయక్, సంతోష్‌యాదవ్, చంద్రమౌళీ, పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

దేవరకొండ : భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటయ్యగౌడ్, వేణుధర్ రెడ్డి, యూనూస్, పవన్‌కుమార్, నాగభూషణం, యుగంధర్‌రెడ్డి, అరుణ సురేష్‌గౌడ్ ఉన్నారు.



దేవరకొండ : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు

మహిళా విద్య క్రాంతికారి సావిత్రిబాయి పూలే

మిర్యాలగూడ : భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. మహిళల విద్యకోసం పాటుపడిన మహిళా విద్య క్రాంతి కారి అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : సావిత్రిబాయి పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు

సావిత్రిబాయి పూలేకు నివాళి



మిర్యాలగూడ అర్బన్ : సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యా నేతలు



మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ శాఖ కార్యాలయంలో..



గుర్రంపోడు : మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా టీచర్లను సన్మానిస్తున్న ఎంఈఓ యాదగిరి



మిర్యాలగూడ టౌన్ : శ్రీగౌతమి జూనియర్ కళాశాల వద్ద ..



దేవరకొండ : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..



అడవిదేవులపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ అర్బన్ : సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



డిండి : ఎంపీడీఓ కార్యాలయంలో..



మిర్యాలగూడ : జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



పెద్దఅడిశర్లపల్లి : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి



హాలియా : నాయుడుపాలెంలో..



హాలియా : వీఎస్‌ఆర్ స్కూల్‌లో..



మిర్యాలగూడ టౌన్ : అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



నాగార్జునసాగర్ : బీసీ గురుకుల విద్యాలయంలో..



నాగార్జున సాగర్ : పైలాన్‌లోని ఆదర్శ ప్రాఠశాలలో..



చింతపల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న లెక్చరర్లు



పెద్దవూర : జెడ్పీహెచ్‌ఎస్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ రాములు



నాగార్జునసాగర్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..



చింతపల్లి : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు



పెద్దవూర : ఆశ్రమ పాఠశాలలో..



కొండమల్లేపల్లి : సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలోని చర్లగూడెం ప్రాథమిక పాఠశాలలో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తన సీడీపీ నిధుల నుంచి రూ.24లక్షలు మంజూరు చేయగా శుక్రవారం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమల స్వామి, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పృధర్‌రెడ్డి, డైరెక్టర్ అలుగుబెల్లి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, పీఆర్ ఏఈ మధు, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

బీమా సౌకర్యం కల్పించాలని హమాలీల ధర్నా

పెద్దవూర : హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ మండల అధ్యక్షుడు కాటేపల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సివిల్ సప్లయ్స్ రాష్ట్ర కమిషనర్‌తో కుదిరిన ఒప్పంద జీఓను వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో క్వింటాకు ఎగుమతి, దిగుమతి కలిపి రూ26లు చెల్లించేవారని ప్రభుత్వం జరిపిన చర్చలతో రూ.29లకు ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు పాత రేట్లనే ఇస్తున్నారన్నారు. పెరిగిన రేట్లను గత 2024 జనవరి నుంచి అమలు చేస్తూ ఏరియర్స్‌తో కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట లక్ష్మయ్య, బొడ్డు వెంకన్న, సల్ల లక్ష్మయ్య, తరి నాగరాజు, రావుల సైదయ్య, ఆవుల నాగరాజు, జె.సైదయ్య, నరహరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. బీసీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, అనంతుల సాయి, బండి, భరత్, రవి, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో 149మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.52లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్,నల్లగాసు జాన్‌యాదవ్, రేఖశ్రీధర్‌రెడ్డి, బిక్కు నాయక్, పవన్‌కుమార్, లచ్చిరాం, వేమన్‌రెడ్డి, నాగభూషణం, కృష్ణయ్య, యుగందర్ పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

జాతీయ రహదారిపై రైతు నిరసన

- కొన్న కొన్ని నెలలకే మొరాయించిన ట్రాక్టర్
- షోరూం నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆరోపణ
- ట్రాక్టర్‌పై పెట్రోల్ పోసి తగలబెడతానంటూ ఆందోళన



ట్రాక్టర్‌పై పెట్రోల్ చల్లుతున్న రైతు మురళి

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ఓ షోరూం ఎదుట రైతు తన ట్రాక్టర్‌ను నిలిపి నిరసన వ్యక్తం చేశాడు. గుడిపల్లి మండల పరిధిలో కేశంనేనిపల్లి తండాకు చెందిన రమావత్ మురళి అనే రైతు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఓ షోరూంలో నెల రోజుల క్రితం ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. ఎప్పటిలాగా శుక్రవారం తన పొలాన్ని దున్నుతుండగా ట్రాక్టర్ ఇంజన్ అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ ట్రాక్టర్ ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో వేరే వాహనానికి కట్టుకొని కొండమల్లేపల్లిలో ఉన్న షోరూంకు తీసుకొచ్చి సమస్యను నిర్వాహకులకు తెలియజేశాడు. ట్రాక్టర్ క్లచ్ ప్లేట్స్ ఫెయిల్ అయ్యాయని షోరూం నిర్వాహకులు తెలిపారు. అయితే ట్రాక్టర్ కొన్న కొన్ని నెలలకే క్లచ్ ఫెయిల్ కావడం ఆయిల్ కారుతుండడాన్ని రైతు మురళి షో రూం నిర్వాహకులను ప్రశ్నించాడు. షోరూం నిర్వాహకులు సమస్యను పరిష్కరించకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురుచూసిన రైతు షోరూం ఎదుట తన ట్రాక్టర్‌ను 167వ జాతీయ రహదారిపై అడ్డంగా నిలిపి ట్రాక్టర్‌పై డీజిల్ చల్లి తగలబెడతానంటూ నిరసన వ్యక్తం చేశాడు. దీంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రైతుతో, షోరూం నిర్వాహకులతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రైతు వినకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

త్రిపురారం : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు గోలి మదుసూధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ప్రజా సంక్షేమ పథకానికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని ముడి పెడుతూ కాలయాపన చేయడం సరికాదన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి లోపు పూర్తి స్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి, ఎలాంటి షరతులు విధించకుండా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షుడు పొనుగోటి హరీష్, రెమదాల రమేష్,వల్లపుదాసు హుస్సేన్, మేకల మధు, ఉర్ధండు రామకృష్ణ, మామిడి మహేష్, బోస్కా నాగరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

త్రిపురారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఎంపీడీఓ విజయ కుమారి, ఎంఈఓ రవి నాయక్ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ టీఎస్-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సైదిరెడ్డి, గంగాదర్, రవి కుమార్, పీఆర్‌టీయు అధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీనివాస చారి ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు